క్లుప్తంగా

ముత్యాలమ్మ హుండీ ఆదాయం రూ.7 లక్షలు



ముత్యాలమ్మ హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న భక్తులు, ఆలయ సిబ్బంది

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించినట్టు ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు తెలిపారు. సుమారు 49 రోజులకు గానూ రూ7,98,056లు ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో నరసాపురం రాజగోపాల స్వామి ఆలయ అధికారి పులగం వేణుగోపాలరావు, సర్పంచ్ కొపనాతి పల్లయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌లు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా క్రిస్మస్ ప్రార్థనలు



క్రిస్మస్ ప్రార్థనల్లో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: క్రీస్తు పుట్టుక లోకోద్ధరణ కోసమే జరిగిందని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని వేములదీవి వెస్ట్ గ్రామంలోని మురాలపేటలో సీయోను ప్రార్థనా మందిరంలో పాస్టర్ మురాల సత్యానందం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ ఆరాధనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు జననానికి సంబంధించిన సన్నివేశాలను చిన్నారులు ప్రదర్శించారు.

వైట్ల కిషోర్‌కు సత్కారం



రవీంద్ర భారతిలో వైట్ల కిషోర్‌ను సత్కరిస్తున్న సినీ నటుడు మురళీ మోహన్

పెనుగొండ: యువ కళావాహిని ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ఆచంటకు చెందిన ప్రముఖ రచయిత, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్లకిషోర్‌ను సినీ నటుడు మాజీ ఎం.మురళీమోహన్ ఘనంగా సత్కరించారు. గురువారం ఆచంటలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌వీ రామారావు గ్రంథావిష్కరణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బుధవారం రాత్రి సత్కరించినట్లు తెలిపారు.

ఘనంగా బాలరాముడి విజయయాత్ర

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో అయోధ్య వెళ్తున్న బాలరాముడి విజయ యాత్ర అత్యంత వైభవంగా సాగింది. బుధవారం రాత్రి స్థానిక గజలక్ష్మి సెంటర్ కంచికామాక్షమ్మ ఆలయం గీతా మందిరం వద్దకు బాలరాముడి విజయయాత్ర చేరుకుంది. పట్టణ ధర్మపరిరక్షణా సమితి అధ్యక్షులు గాదె వెంకన్న ఆధ్వర్యంలో భక్తులు బాలరాముడికి పూజలు చేసి హారతులు ఇచ్చి ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో తులా రామలింగేశ్వరరావు, కేవీఎల్ నరసింహరాజు, జక్కంపూడి కుమార్, అంబటి రాజు పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో 26 మంది ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: విద్య అనంతరం ఉద్యోగ అన్వేషణలో ఉన్న నిరుద్యోగులకు క్యాంపస్ డ్రైవ్‌లు ఎంతగానో దోహదపడతాయని చాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ కేవీఆర్ఆర్ నరసింహరావు అన్నారు. గురువారం కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 82 మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో 26 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థుల్లో 9 మంది చాంబర్ కళాశాల విద్యార్థులేనని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. కళాశాల సెక్రటరీ రామరాజు, హెచ్‌ఆర్‌లు పవన్, మాధవన్ పాల్గొన్నారు.

ఆటలతో మానసిక ఒత్తిడి దూరం



పోడూరు: కొమ్ము చిక్కాలలో క్రీడాకారులతో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

పాలకొల్లు అర్బన్: ప్రతి రోజూ ఆటలు ఆడడం వల్ల మానసిక ఒత్తిడి దూరమై మెదడు చురుగ్గా పనిచేస్తుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణం, మండలంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా శిబిరాలను ఆయన సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడా పోటీలను ప్రారంభించారు. పట్టణంలోని బీఆర్‌ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మహిళల కబడ్డీ, పురుషుల వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. అలాగే మండలంలోని శివదేవునిచిక్కాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి గుడాల గోపి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ప్రభుత్వం గుర్తించి వారిని ఆయా క్రీడల్లో మరింత శిక్షణ ఇవ్వడానికి ప్రోత్సహిస్తుందన్నారు. అలాగే నగదు పారితోషికాలు కూడా అందజేస్తుందన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ...

కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కార్డులో వైద్యం పొందే వెసులబాటును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని గుడాల గోపి అన్నారు. పట్టణంలోని 20వ వార్డు సచివాలయంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోట రత్నరాజు, పెదగోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కొత్రగింజల శ్రీనివాస్, దొంగ సత్తిబాబు, రావి నాగేశ్వరరావు, శీలం సూరిబాబు, కెల్లా పెద్దిరాజు, ఉండ్రాజవరపు రవికుమార్, జోగాడ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొమ్ముచిక్కాలలో..

పోడూరు: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. కొమ్ముచిక్కాల జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 'ఆడుదాం..ఆంధ్ర' క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 47 రోజుల పాటు జరుగనున్న క్రీడాపోటీల్లో క్రీడాకారులంతా ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో క్రీడల్లో ప్రతిభ చూపే వారిని గుర్తించి వారిలో క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించాలని వ్యాయామ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీడీఓ డి.సుహాసిని, నాయకులు గుంటూరి చంటిరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ, వీరవల్లి దుర్గారావు, యరకరాజు పెద్దిరాజు, కుచ్చర్లపాటి కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలోని వివిధ గ్రామాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు గురువారం కూడా అట్టహాసంగా నిర్వహించారు. మార్టేరులోని శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. నెలమూరులో గురువారం ఖోఖో పోటీలు జరిపారు. మార్టేరులో ఎస్వీజీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చిర్ల చిన సూర్యనారాయణరెడ్డి, నెగ్గిపూడి గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో పీడీ కర్రి కృష్ణారెడ్డి వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. నెలమూరులో గ్రామ సర్పంచ్ కుచ్చర్లపాటి పద్మావతి వెంకటపతిరాజు, ఎంపీటీసీ సభ్యురాలు నాగరాజు లక్ష్మి వెంకటరామరాజు, ఉపసర్పంచ్ కోయ మోహన్‌రావుల పర్యవేక్షణలో స్థానికంగా విజేతలైన క్రీడాకారులకు నగదు బహుమతిని అందజేశారు.

నరసాపురం మండలంలో

నరసాపురం రూరల్: నరసాపురం మండలంలోని తూర్పుతాళ్లు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించారు. వాలీబాల్, షటిల్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రెండు టీంలతో పాటు పెదమైనవానిలంక, పెదమైనవానిలంక-2, వేములదీవి టీంపోటీల్లో హోరాహోరీగా తలపడ్డాయి.



పెనుమంట్ర: మార్టేరులో శ్రీవేణుగోపాల క్రీడా ప్రాంగణంలో హోరాహోరీగా కబడ్డీ ఆడుతున్న బాలికలు



నరసాపురం రూరల్: తూర్పుతాళ్లు ఉన్నత పాఠశాలలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కమ్యూనిటీ భవన నిర్మాణాల పరిశీలన

పెనుగొండ: నియోజకవర్గంలో పలు సంఘాలకు మంజూరు చేసిన కమ్యూనిటీ భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆచంటలో కాపు కమ్యూనిటీ భవన నిర్మాణంతో పాటు, ఇతర భవన నిర్మాణాలను పరిశీలించారు. ఆచంట నియోజకవర్గంలో పలు కమ్యూనిటీ భవ నిర్మాణాలకు ముందస్తుగా మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సొంత ఖర్చులతో ఐరన్, సిమెంట్, ఇతర నిర్మాణ సామాగ్రి సమకూర్చడంతో నిర్మాణాలను వేగంగా ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ పాలనలోఅన్ని వర్గాలకు పారదర్శకంగా సమన్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఆచంట నియోజకవర్గంలో నాలుగేళ్ల కాలంలో ప్రతీ గ్రామంలోనూ అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కుక్కల కిరణ్‌కుమార్, మేడిచర్ల పండు, ముత్యాల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



ఆచంటలో కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

రంగనాథరాజును కలిసిన ఈడా చైర్మన్ శ్రీనివాస్

తూర్పుపాలెంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజును నూతనంగా నియమించబడిన ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసారు. పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు, ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీలు కర్రి నారాయణ రెడ్డి(వాసు), పుతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), పార్టీ నాయకులు మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, దంపనబోయిన బాబూరావు, గుబ్బల వీర బ్రహ్మం, కాకిలేటి బాపిరాజు, కొమ్మిరెడ్డి దత్తు, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, దంపనబోయిన హరి తదితరులు పాల్గొన్నారు.

రంగనాథరాజును కలిసిన నాగరాజ మోహన్‌రెడ్డి

పెనుమంట్ర: పెనుమంట్ర మండల వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులైన పెనుమంట్ర గ్రామానికి చెందిన కొవ్వూరి నాగరాజమోహన్‌రెడ్డి గురువారం మండలంలోని యువజన విభాగం కార్యకర్తలతో కలిసి ఆచంటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజును సత్కరించారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని యువజన విభాగం నాయకులకు రంగనాథరాజు సూచించారు. కార్యక్రమంలో పెనుమంట్ర వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, యువజన విభాగం నాయకులు అంగర నాగరాజు, దొంగ నరసింహమూర్తి, లాజర్, జంపన శ్రీనివాసరాజు, నల్లమిల్లి రాంబాబు, గోపిరెడ్డి, తమనంపూడి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి కనికిరెడ్డి, నల్లమిల్లి గణపతిరెడ్డి, తేతలి సుబ్రహ్మణ్యరెడ్డి, తేతలి ఫణిరామకృష్ణారెడ్డి తదితరు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీ హోమం

పెనుగొండ: గ్రామంలోని భవానీ పీఠంలో గురు భవానీలు పిల్లి శంకరం, నక్కా వేద వ్యాస శాస్త్రిల ఆధ్వర్యంలో 34వ సంవత్సర మహాగణపతి హోమం, చండీ హోమం, మహాలక్ష్మీ హోమాలు వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి పీఠంలో అమ్మవారికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం హోమాన్ని జోశ్యుల సుబ్బారావు, జోశ్యుల వెంకటరామ్‌ల పర్యవేక్షణలో శిష్యబృందం వేద మంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీకేపీ విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కేఆర్ రాజు, డాక్టర్ కలిదిండి అన్నపూర్ణలను భవానీ మాలధారులను ఘనంగా సత్కరించారు. ముత్యాల మురళీ, కుక్కిరి రవి, గుబ్బల దామోదర్, ఆదిరెడ్డి, సందీప్, పాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్

నరసాపురం: జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్ జయరాజు దంపతులు గురువారం కలెక్టరేట్‌లో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. పుష్పగుచ్ఛం అందించి, జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

క్షీరారామలింగేశ్వరుని సేవలో ఎమ్మెల్సీ రవీంద్రనాథ్



ఎమ్మెల్సీ వంక రవీంద్రకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామిని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి విచ్చేసిన రవీంద్రకు ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం క్షీరారామలింగేశ్వరస్వామి, జనార్ధనస్వామి, లక్ష్మీపార్వతి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనం అందజేశారు. చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు రవీంద్రకు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, చిత్రపటాన్ని అందజేశారు. రవీంద్ర పుట్టినరోజు కావడంతో పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద శాలువ కప్పి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చందక సత్తిబాబు, బాకూరి నిరంజన్, మోర్త గిరీష్, ఇజ్జాడ చినబాబు, గంటా నరేష్, జమ్ము కాశి, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పోడూరు/పెనుగొండ/పెనుమంట్ర: సబ్‌స్టేషన్ మరమ్మతులు, ఫీడర్స్ మరమ్మతులు, ట్రీ కటింగ్ పనుల కారణంగా పలు సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఈఈ బి.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పోడూరు మండలంలోని పెనుమదం, గుమ్ములూరు, రావిపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే పెనుగొండ మండలంలోని పెనుగొండ, వడలి, కొఠాలపర్రు సోమరాజు చెరువులకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వివరించారు. పెనుమంట్ర మండలంలోని పెనుమంట్ర , బ్రాహ్మణచెర్వు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఈవీఎంలపై అవగాహన

పెనుగొండ: వడలి పంచాయతీలో ఈవీఎంలపై అవగాహన కల్పించారు. గురువారం ఉదయం 11 గంటలకు పంచాయతీ ఆవరణలో ఈవీఎంల పనితీరు, వాటిని ఉపయోగించడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ, ఎస్.ఏడుకొండలు, ఎస్.దుర్గా సాయి పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతితో ఎంతో మేలు

మొగల్తూరు: మిచాంగ్ తుపాను కారణంగా దాళ్వా సాగు పనులు ఆలస్యం కావడంతో రైతులు విత్తనం వెదజల్లే పద్ధతి పాటించాలని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ సూచించారు. గురువారం మొగల్తూరులో పర్యటించిన ఆయన వ్యవసాయ భూములు వద్దకు వెళ్లి నేరుగా రైతులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 2320 ఎకరాల్లో సాగు చేపడతారని అంచనా వేశామన్నారు. అందుకు 116 ఎకరాల్లో ఆకుమడులు అవసరం కాగా ఇప్పటివరకూ కేవలం 30 ఎకరాల్లో మాత్రమే ఆకుమడి విత్తనాలు వేశారన్నారు. తుపాను కారణంగా పంట పనులు ఆలస్యం కావడంతో 120 రోజుల్లో చేతికొచ్చే 1153, 1156 రకం విత్తనాలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. విత్తన శుద్ధి చేయడం ద్వారా తెగుళ్ల బారి నుంచి పంటను రక్షించుకోవచ్చున్నారు. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న విత్తనాలు, పురుగు మందులుతో పాటు సిబ్బంది అందించే సలహాలు, సూచనలు పాటించాలన్నారు.